# నకిలీ వీసాలతో మహిళలు.. ఎయిర్ పోర్టులో హైడ్రామా

Last Updated: December 7, 2021 at 8:09 pm

నకిలీ వీసాలు, పత్రాలతో గల్ఫ్ వెళ్లేందుకు ప్రయత్నించిన 44 మంది మహిళలను శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 44 మంది మహిళలు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లే ప్రయత్నం చేశారు. వీరి అవసరాన్ని ఆసరాగా తీసుకున్న కొంతమంది దళారులు డబ్బులు తీసుకొని నకిలీ వీసాలు, ధ్రువీకరణ పత్రాలను సృష్టించారు. అందరికీ శంషాబాద్ విమానాశ్రయం నుంచి టికెట్లు బుక్ చేశారు. మహిళలు వాటితో ఎయిర్ పోర్టుకు చేరుకోగా.. వీసాలను పరిశీలించిన ఇమిగ్రేషన్ అధికారులు అవన్నీ నకిలీవని తేల్చారు. పట్టుబడ్డ మహిళలను ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించారు. విచారణ జరుగుతోంది.

Source: https://tolivelugu.com/police-interrogates-44-women-possessing-fake-visa/